నేటి దినపత్రిక
# సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
బుధవారం 06
మార్చి 2024
పేజీలు 8

-రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల అభయం

-హద్దు మీరితే తాట తీస్తా

-పద్ధతిగా ఉంటే పద్ధతి...

పద్ధతి తప్పితే దబిడి దిబిడే

## ధైర్యంగా ఉండండి

# నేనున్నాను



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఈ నెల 10వ తేదిన ప్రకాశం జిల్లా మేదరమెట్లలో జరగనున్న సిద్ధం సభపై కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు, కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశంను నెల్లూరు ఎంపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జీలు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అభయం ఇచ్చారు. ఈ సందర్భంగా  రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యర్థులకు ఫుల్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా సరే పద్ధతిగా ఉంటేనే పద్ధతి...లేదంటే దబిడి దిబిడి అవుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు, వైస్సార్సీపీ అభిమానుల జోలికి వస్తే తాటతీస్తామని తనదైన శైలిలో ప్రత్యర్థులకు బాస్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. మేము ఒక పద్ధతి ప్రకారం ఉండే శాంతికాముకులమని, ఇతరులను ప్రేమించే సుగుణం కలవారిగా రాజకీయాలు నడుపుతున్నామని, కానీ ఈ మధ్యకాలంలో కొందరు రాజకీయ స్వార్ధపరులు  హద్దులుమీరి అసత్య ప్రచారాలు, తమ గౌరవంపైన బురదజల్లే కార్యక్రమాలు చేస్తూ శునకానందం పొందుతున్నారని అటువంటి వారికి ఒకటే చెబుతున్నాను.... ఇక్కడెవరు ఖాళీగా కూర్చోలేదని...హద్దులు మీరి ప్రవర్తిస్తే తోకలు కత్తిరించడానికి కూడా వెనకాడబోమని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అతి సున్నితంగా హెచ్చరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు ఎటువంటి భయాందోళనకు గురి కావద్దని, మిమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు...మీ అందరికీ అండగా నేనున్నాను, పార్టీ కార్యకర్తల కోసం ఎందాకైనా తెగించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా కల్పించారు. కార్యకర్తలు నాయకులలో నూతన ఉత్సాహాన్ని నింపిన రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రసంగంతో ఒక్కసారిగా ఎంపీ కార్యాలయము ఈలలు, చప్పట్లు, జిందాబాద్ లతో మార్మోగిపోయింది.

ఈనెల మేదరమెట్లలో జరగనున్న సిద్ధం సభకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు, అందరూ సంసిద్ధంగా ఉండాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటినుంచే చేయాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి దిశ నిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైసీపీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి తదితరులతోపాటు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్స్ లోని వైస్సార్సీపీ నాయకులు, కార్పొరేటర్లు, ఇన్చార్జ్లు, అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలతో నిరుద్యోగ యువతకు

# ఉజ్వల భవిష్యత్



**నెల్లూరు (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్**రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి  వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలతో నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభించనుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. మంగళవారం ఉదయం విశాఖపట్నం నుంచి నెల్లూరు నగర సమీపంలోని వెంకటేశ్వరపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా నిర్మించిన నైపుణ్య శిక్షణ కేంద్రం భవనాన్ని ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ముఖ్యమంత్రి ఒకేసారి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థినీ విద్యార్థులకు వివిధ కోర్సులలో వృత్తి శిక్షణ నైపుణ్యం అందించి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి సమాజంలో వారికి గుర్తింపు తీసుకురావడమే ప్రధాన ఉద్దేశం గా ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు

మిగతా 2లో

## స్థానిక సంస్థల బలోపేతానికి కార్యాచరణ పై చర్చ




### - 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల అవసరాలను అంచనా వేయడానికి, ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి కార్యాచరణను సిద్ధం చేసేందుకు అవసరమైన సూచనలను అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఐదవ రాష్ట్ర ఆర్థిక సంఘం కమిషన్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ ఎస్.రత్నకుమారి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్  సెంటర్ విభాగంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో చైర్ పర్సన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ముందుగా నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్, ఐ.ఏ.ఎస్., చైర్ పర్సన్ ను పుష్పగుచ్చం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ నగర పాలక సంస్థలో రెవెన్యూ వసూళ్ళు, ఖర్చులు, పన్నులు, ప్రాథమిక అవసరాల లభ్యత, కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత పథకాల్లో భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి, జవాబుదారితనం పెంచడానికి, ప్రణాళికేతర మూలధనాన్ని తీర్చడానికి, స్థానిక సంస్థల అవసరాలను అంచనా

మిగతా 2లో



## వైకాపా జిల్లా అధ్యక్షుడిగా

# చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు ,మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నియమిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం ఆ పార్టీ అధిష్టానం ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పేరును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలించింది. దీంతో ఆయన పేరు దాదాపు ఖరారు అయినట్లు విశ్వసనీయ సమాచారం.

## మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆత్మీయులతో సమావేశం.






**కావలిమేజర్ న్యూస్:**కావలి పట్టణంలో బాపూజీ నగర్ వంటేరు కార్యాలయంలో మంగళవారం కావలి ఉదయగిరి నియోజకవర్గం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తనకు తన రాజకీయ ఎదుగుదలకు తన వెన్నంటి ఉండి సూచనలు తగు సలహాలు, సహాయ సహకారాలు అందిస్తూ పదవి ఉన్నప్పటికీ లేకపోయినా తన అభిమానులుగా వెంట నడుస్తున్న ప్రతి అభిమానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 1994లో రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా 20వేల ఓట్ల మెజారిటీతో కావలి నియోజకవర్గం లో ప్రజలు నాకు విజయాన్ని ఇచ్చారని తెలిపారు. శాసనసభ్యులుగా కావలి పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అవి ఇప్పటికీ కూడా అలాగే ఉండిపోయనే ఆ అభివృద్ధి మంగళవారం ఆత్మీయ సమావేశంలో నా ఆత్మీయులు ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా రైతులకు సాగునీరు అందించే భాగంగా సోమశిల కాలువ పరిధిలో రైతులకు సాగునీరు సదుపాయం కల్పించేందుకు బ్యాలెన్స్ రిజర్వాయర్ను నిర్మించారు నిర్మించడం జరిగిందని, సోమశిల కాలువకు అన్ని నిధులు సమకూర్చామని తెలిపారు. అలాగే రామాయపట్నం పోర్టు నిర్మాణం తమ కృషి అని ఎందుకు తన వెంట వేలాదిమంది అభిమానులు పాదయాత్రలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. 2014లో అప్పటి వైసిపి ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సూచన మేరకు వైసీపీలో చేరడం అనంతరం కావలి ఉదయగిరి శాసనసభ్యుల విజయానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి విజయానికి తనతో పాటు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంధి యానాది శెట్టి తో కలిసి గెలిపించడం జరిగిందన్నారు. అయితే వైసీపీలో ఇరువురి ఎమ్మెల్యేలు తన రాజకీయ ప్రస్తానానికి ఎలాంటి సహకారం లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తనకు ఏ అవకాశం ఇవ్వలేదని తన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రస్తుత ఉదయగిరి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనను ఇంతవరకు సంప్రదించలేదని, తాను అవసరం లేని పార్టీలో ఉండడం కష్టమని అందుకే ఆత్మీయులతో మాటామంతి కలిపి వారి సలహాలు సూచనలు మేరకు రాజకీయ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఒంటేరు ఏ నిర్ణయం తీసుకున్న మా పయనం అటే ఉంటుందని ఆయన అభిమానులు తెలిపారు. అయితే తెలుగుదేశం వైపు మొక్కు చూపుతున్నట్లు సమాచారం. కాగా వైసీపీ నుండి సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఫోన్లో సంప్రదిస్తున్నారని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో టచ్ లో ఉన్నారని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ నిర్ణయం ఆత్మీయుల అభిప్రాయం మేరకే ఉంటుందని తన స్పష్టం చేశారు. రెండు రోజుల్లో ఏ నిర్ణయం తెలియజేస్తామని ఆయన పత్రికా ముఖంగా తెలిపారు.

## కాపు నేత మెతుకు రాజేశ్వరి భర్త రమేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కావ్య క్రిష్ణారెడ్డి

**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం కు చెందిన కాపు నేత మెతుకు రాజేశ్వరి భర్త మెతుకు రమేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం బిట్రగుంట లోని వారి నివాసానికి వెళ్లి రమేష్ భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రాపూరు మండలంను అభివృద్ధి చేస్తా - నేదురుమల్లి

**రాపూరు మేజర్ న్యూస్ :** రాపూరు తెలుగు గంగా అతిథి గృహంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాపూరు మండలంను అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రస్తుత ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి అభివృద్ధి నిరోధకుడుగా ఆయనను అభివర్ణించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ని మరల ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.రాపూరు పట్టణంలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను ఓపికగా వింటూ ముందుకు సాగారు రాపూరు పట్టణంలో డ్రైనేజీ సమస్యలు త్రాగునీరు సమస్యలు రోడ్ల సమస్యలు పట్టణ ప్రజల ఆయన దృష్టికి తీసుకొచ్చారు ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నేటికీ రాపూరు వెనుకబడిన ప్రాంతంగా ఉందని మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని ఇప్పటివరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా76 వేల ఇళ్లకు వెళ్లి వాళ్ల సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రతి సచివాలయానికి 50 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి, జె సి ఎస్ ఇంచార్జ్ దందోల్ నారాయణరెడ్డి. వైస్ ఎంపీపీ పెంచల్ రెడ్డి, సర్పంచ్ భూపతి జయమ్మ, రాపూరు మాజీ సర్పంచ్ పిట్ట బోయిన యాదవ్, పిచ్చి రెడ్డి, ఏటూరి విజయ, మురళి రెడ్డి, పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న యువనాయకుడు మేకపాటి అభినవ్

**దుత్తలూరు మేజర్ న్యూస్.** పేదవారికి సహాయం చేయడంలో మేకపాటి కుటుంబంది పెద్ద చేయి అని అందరికీ తెలిసిందే...ఈ మధ్య దుత్తలూరు మండలం, తెడ్డుపాడు ఎస్సీ కాలనీ రైతుల పొలాల వద్ద సోలార్ ప్యానెల్స్ కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని, పొలం ఎండిపోతుందని మొరపెట్టుకోగా...అన్నధాతలు కన్నీరు పెట్టుకోకూడదనీ వారికి సోలార్ పానెల్స్ కొరకు తన సొంత నిధులు వెచ్చించి వారికీ ఆర్థిక సహాయం అందించిన యువనాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి



## తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ కాంత్ పటేల్.

**స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహించడమే మొదటి ప్రాధాన్యత.**

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాను ఎస్పీ .కృష్ణ కాంత్ పటేల్.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా మంగళవారం బాధ్యతలు చేపట్టిన కృష్ణ కాంత్ పటేల్ ఆయన మీడియాతో మాట్లాడుతూతిరుపతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా పుణ్యక్షేత్రం భక్తులకు భద్రతే ప్రధాన లక్ష్యంశాంతి భద్రతలకు పెద్దపీట వేస్తా.. పరిరక్షించడాన్ని అత్యంత కీలకంగా తీసుకుంటానని పోలీసులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ చట్ట ప్రకారం విధులు నిర్వహించాలని నూతనజిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ తెలియజేశారు

## వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలతో నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్

చెప్పారు. నెల్లూరు వెంకటేశ్వరపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీ సురేష్ ప్రభు నిధులు రూ 70 లక్షలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనం ఏర్పాటుతో నెల్లూరు నగర పరిసరాల్లోని నిరుద్యోగ యువత, విద్యార్థిని విద్యార్థులకు స్థానిక పరిశ్రమల సహకారంతో వివిధ వృత్తి నైపుణ్యాలపై శిక్షణ లభించి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వినీల్ కుమార్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్యాంసన్, ప్రిన్సిపాల్ ఎస్ రాజగోపాల్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ హెడ్ శివ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల బలోపేతానికి కార్యాచరణ పై చర్చ

వేయడానికి అవసరమైన చర్యలను సూచించాలని కమిషన్ తెలియజేశారు. ఈ సమావేశంలో సభ్యులు కే.కృపాకర్ రావు, ఎం.వి.ఎన్.పద్మారావు ,నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు గంగ నీటిని విడుదల చేసిన కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్** :మండలంలోని పునబాక చెంబేడు రోసనూరు గ్రామంలోని రైతులకు పంట పొలాలకు సాగు నీరు, పశువులకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి సింగమాలలో ఉన్న గేట్ లను తెరచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులను హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి, యువ నాయకులు ఎల్లు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో విజయవంతం

## 100% శాతం పోలియో చుక్కలు నమోదు

### " డాక్టర్ చంద్రకళ వెల్లడి"



దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:-దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా!! చంద్రకళవెల్లడించారు. 8 విలేజ్ హెల్త్ క్లినిక్ ల పరిధిలో ఉన్న గ్రామాల్లోని అర్హులైన 0 -5 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మొత్తం పిల్లలు2349 మందికి గాను2266 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించి 96.47% శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. సోమవారం నిర్వహించిన హౌస్ టు హౌస్ సర్వేలో59 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగింది. అదేవిధంగా కడవరి దినమైన మంగళవారం24 మంది పిల్లలకు పోలియో చుక్కలు అందించి 100% శాతం సత్ఫలితాలు సాధించినట్లు వైద్యాధికారిని వెల్లడించారు. ఈ కార్యక్రమ పర్యవేక్షకులుగా పద్మావతి, మైధిలి, గోపి కిరణ్ పర్యవేక్షించి ఏ ఒక్కరికి పోలియో చుక్కలు అందించలేదని అభియోగాలు రాకుండా ఈ కార్యక్రమ%శీ% విజయవంతా నికి సహకరించారు. సిహెచ్ఓ సంపూర్ణమ్మ మొబైల్ టీం లో గ్రామాల వెలుపల పలు రకాల సంచార కూలీల పిల్లలకు ఇటుక బట్టీలు, పొలాలలో నివాసముంటున్న వారి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమ పర్యవేక్షకులుగా డాక్టర్ చైతన్య ఎట్టువంటి అసౌకర్యాలు, అవాంతరాలు లేకుండా చర్యలుచేపట్టారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు, నూరు శాతం సత్ఫలితాలు సాధించినందుకు ఆరోగ్య సిబ్బంది, పర్యవేక్షకులు, బూత్ లలో పనిచేసిన సభ్యులకు వైద్యులు ధన్యవాదాలు తెలియజేశారు.౧

## త్వరిత గతి న నాడు-

## నేడు పనులు నాణ్యతగా చేపట్టాలి



ఉదయగిరిమేజర్ న్యూస్.మండలంలో ప్రభుత్వపాఠశాలల్లో రెండవదశలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులు నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఎంఈవో-1 షేక్. మస్తాన్వలి పేర్కొన్నారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో హెచ్ఎంలు, తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆన మాట్లాడుతూ పనుల్లో నాణ్యమైన ముడిసరుకును వాడాలన్నారు. నాడు - నేడు బ్యాంకు ఖాతాల యందు ప్రభుత్వం విడుదలచేసిన నిధులు జమయ్యాయన్నారు. ఈసమావేశం లో ఏవీఈడబ్ల్యుఐడిసీ ఏఈ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ఉదయగిరి మేజర్ న్యూస్.ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని శైవ క్షేత్రాలకుమహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 8వ తేదిన భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు డీఎం శ్రీనివాసరావు పేర్కొ న్నారు.ఆయన మంగళవారం డిపోలోసూపర్ వైజర్లు అసోసియేషన్ నాయకులతో సమీక్షిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోపరిధిలని సిద్దేశ్వరం, కోవిలంపాడు, బైరవకోన క్షేత్రాలకుపోరుమామిళ్ల, ఉదయగిరి, సీతారాంపురంలనుండి 20 ప్రత్యేక బస్సులు నడుపుతు న్నామన్నారు.ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ ఉద్యోగులు సహకరించా అన్నారు. ఈసమా వేశంలో నాగభూషణం, నాగరత్నం, విశ్వవాదం, భాస్కర రెడ్డి, వెంకటే శ్వర్లు పాల్గొన్నారు.

# పండుగ సమయంలో అటవీ పరిసరాలు శుభ్రంగా ఉంచండి-ఫారెస్ట్ రేంజర్ ఉమామహేశ్వర్ రెడ్డి

సీతారామపురం మేజర్ న్యూస్ నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే ప్రముఖ సిద్దేశ్వర శివాలయంలో జరుగు శివరాత్రి ఉత్సవాలలో అటవీ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని ఉదయగిరి రేంజ్ అటవీ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు సిద్దేశ్వర శివాలయాన్ని సందర్శించిన ఆయన ఆలయ కమిటీ చైర్మన్ లకిడి బ్రహ్మయ్య, పూజారి సిద్దయ్య, మహేశ్వర స్వామి, ఇతర స్వాములకు తగు సూచనలు తెలియజేశారు. ఉత్సవాలు జరుగు సమయంలో ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని, పేపర్ గ్లాసులు పేపర్ ప్లేట్లు , మట్టి కుండల ద్వారా మంచినీటి సరఫరా చేసి, భక్తుల అవసరాలు తీర్చేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా రాత్రి పూట సమయాలలో బాణాసంచా కలిస్తే అటవీ ప్రాణులు ఇబ్బంది పడతాయని తెలిపారు. రాత్రి సమయంలో వాహనదారులు సైతం నిదానంగా తమ వాహనాలను నడపాలని తెలిపారు. రాత్రి సమయాలలో వన్య ప్రాణులు రోడ్డు ఇరువైపులా సంచరిస్తూ ఉంటాయని, ఆలయ కమిటీ సిబ్బంది రోడ్డు మలుపుల వద్ద సూచిక బోర్డులు, నీటి బ్రిడ్జిల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పొలం గారి పల్లి వద్ద అటవీ తనిఖీ కేంద్రంలో ప్రతి ఒక్క వాహనం తనకి చేయించుకుని అటవీ సిబ్బందికి



సహకరించాలని తెలిపారు. ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక ఆలయ ఉత్సవ కమిటీ తాత్కాలిక షెడ్ నిర్మిస్తే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం సిద్దేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ లకిడి బ్రహ్మయ్య మాట్లాడుతూ అటవీ అధికారుల సలహాలు సూచనలు తీసుకుని శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

# బాధ్యతగాన్నికల విధులు నిర్వర్తించాలి. ఆర్వో



ఉదయగిరిమేజర్ న్యూస్.ఉదయగిరి నియోజకవర్గంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల నిర్వాహణకు నియమించిన ఎన్నికల సిబ్బంది బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిరాజా రమేష్ ప్రేమకుమార్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాల యంలో జోనల్, సెక్టారు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల కునుగుణంగా పనిచేస్తుండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యక దృష్టి సారించాలన్నారు. ఈవీఎంల వినియోగంపై ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. జోనల్, సెక్టారు అధికారులు వారికి కేటాయించిన జోన్ల పరిధిలో అప్రమత్తంగా వుండాలన్నారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చే యాలన్నారు. సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ఈసమావేశంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెహ్రూబాబు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సోమిరెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే.



## మండల వైకాపా నాయకులు.

ముత్తుకూరు ,మార్చి 6 (మేజర్ న్యూస్) రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే అని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో తాళ్లపూడి గ్రామపంచాయతీ ప్రజలతో కలిసి విలేకరుల సమావేశం జరిపారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి మాట్లాడారు. తాళ్లపూడి గ్రామంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి లపై చేసిన ఆరోపణలను పార్టీ నాయకత్వం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అవినీతి, అక్రమాలు ,తమ నాయకులకు అలవాటు లేదని ఆ సిద్ధాంతం మాజీ మంత్రిసోమిరెడ్డికే వర్తిస్తుంది అన్నారు. అసత్తపు ఆరోపణలు మానుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి సూచించారు. పలు దఫాలుగా ఓటమి చెందినా మాజీ మంత్రి సోమిరెడ్డి వైఖరి మార్చుకోలేదని ఆయన విమర్శించారు. మరోసారి విమర్శలు చేస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, గ్రామాల అభివృద్ధికి మండల పార్టీ నాయకులు నిరంతరం శ్రమిస్తుంటే విమర్శలు చేయడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. సర్వేపల్లి నియోజకవర్గం నుండి టిక్కెట్ తెచ్చుకునే సమస్య గురించి సోమిరెడ్డి ఆలోచించాలని ఆయన విమర్శించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ గోపాల్ మాట్లాడారు. అభివృద్ధి పట్ల తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమా అంటూ మాజీ మంత్రిని ప్రశ్నించారు. మరోసారి విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నెల్లూరు శివప్రసాద్, కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు నవీద్ భాషా, నాయకులు సూరి, రాజా, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విజయసాయిరెడ్డి పర్యటన విజయవంతం చేయాలి.

## సమన్వయకర్త మేకపాటి

దుత్తలూరు మేజర్ న్యూస్. ఒకటి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి తొలిసారిగా వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి ప్రకటన తర్వాత తొలిసారిగా వస్తున్న సందర్భంగా కావలిలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు అనంతరం నెల్లూరులో ప్రారంభించే పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనాలన్నారు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ప్రకటించడంతో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాయకుల్లో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందన్నారు అటు కేంద్రంలో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే వ్యక్తి విజయ సాయి రెడ్డి అన్నారు విజయ సాయి రెడ్డి రాకతో టిడిపిలోకి వలస పోయిన నాయకులు తిరిగి పాత గూటికి చేరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వింజమూరు కలిగిరి జడ్పీటిసిలు గణపం బాలకృష్ణారెడ్డి పావులూరి మల్యాద్రి రెడ్డి కన్వీనర్లు దొంతు రెడ్డి వాసుదేవ రెడ్డి గానుగపెంట ఓబుల్ రెడ్డి కాటం రవీంద్రారెడ్డి చింతం రెడ్డి సుబ్బారెడ్డి తిరుపతి నాయుడు మాజీ ఏఎంసి చైర్మన్ అలీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా సీనియర్ ఇంటర్ పరిక్షలు - 868మంది హాజరు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో మంగళవారం ఇంటర్మీడియట్ ద్వితియసంవత్సర విద్యార్థులకు పబ్లిక్‌పరిక్షలు ఎలాంటి అవాంఛనీయసంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం పరిక్షలు ప్రారంభమైన సంగతి తెల్సిందే. పట్టణంలోని శ్రీ షిరిడిసాయిరామ్ జూనియర్ కాలేజి, ప్రభుత్వ జూనియర్‌కాలేజి, బిఎస్ఆర్ జూనియర్‌కాలేజి, ప్రియదర్శిని జూనియర్ కాలేజిల్లో పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మంగళవారం మొత్తం 899మంది విద్యార్థులకుగాను 868మంది హాజరుకాగా 31మంది గైర్హాజరయ్యారు. శ్రీషిరిడిసాయిరామ్ కాలేజిలో 238మందికిగాను235మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా కె.పెంచలయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా ఐ.శిరీష వ్యవహరించారు. ప్రియదర్శిని కాలేజిలో 173మందికిగాను 163మంది హాజరయ్యారు.అక్కడ చీఫ్‌గా ఐ.లవకుమార్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా జాన్‌లు వ్యవహరించారు. ప్రభుత్వ జూనియర్‌కాలేజిలో 261మందికిగాను 245మంది హాజరుకాగా ఇక్కడ చీఫ్‌గా పి.లక్ష్మిరెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆపీసర్‌గా రాజారామ్‌రెడ్డి వ్యవహరించారు. బిఎస్ఆర్ కాలేజిలో 227మందికిగాను 225మంది హాజరుకాగా అక్కడ చీఫ్‌గా ఎం.నిరంజన్‌కుమార్, డిపార్ట్‌మెంట్ ఆపీసర్‌గా ఎం.వి.చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. పరిక్షల కస్టోడియన్‌గా ఎం.సుకుమార్ వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ఐ ముత్యాలరావు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## "ఆనం"ను కలిసిన "కాకర్ల"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖా మాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పనోటీచేయనున్నారంటున్న ఆనం రామనారాయణరెడ్డిని మంగళవారం తన నివాసంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అపార రాజకీయానుభం, జిల్లావ్యాప్తంగా అశేష అనుచరగణం కలిగిన రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాకర్ల సురేష్ ఆనంను శాలువా,పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. రానున్న ఎన్నికల్లో తమ నియోజకవర్గంలో తనకు సహకారమందించాలని రామనారాయణరెడ్డిని సురేష్ కోరారని చెబుతున్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సూపర్‌సిక్స్ - ప్రజలకు బంపర్‌ఎఫెక్ట్ -"ఆనం"




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు రానున్న ఎన్నికలకు గాను ప్రజలకు సూపర్‌సిక్స్ అంటూ ఆరుఅంశాల భరోసా కల్పించడం అందరికీ ఎంతో ప్రయోజనకరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాజీ మంత్రివర్యులు, వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గంనుండి టిడిపి అభ్యర్థిగా పోటీచేయనున్న ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేస్తున్నారు. ఈమేరకు ప్రజల్లోకి ఈ సూపర్‌సిక్స్ అంశాలను పంపించేలా ప్రత్యేక ఏర్పాట్లు గావిస్తున్నారు. యువగళం, మహాశక్తి, పూర్‌టురిచ్, అన్నదాత, ఇంటింటికితాగునీరు, బిసిలకు రక్షణచట్టం అనే ఆరు అంశాలు నిజంగా ప్రజలకు అత్యంత మేలుచేసే సూపర్‌సిక్స్ అంశాలని రామనారాయణరెడ్డి స్పష్టం చేస్తూ ఈ అంశాలను ప్రజలు బాగా గమనించాలని వివిద సాధనాల ద్వారా రామనారాయణరెడ్డి ప్రజలను కోరుతున్నారు.

# "వ్యూహం" సినిమాను తిలకించిన ఎమ్మెల్యే మేకపాటి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరుపట్టణంలోని శ్రీనివాసాసినిమా థియేటర్‌లో మంగళవారం ఉదయం వ్యూహం సినిమాను స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి తిలకించారు. ఆయన మంగళవారం 3షోలును తన స్వంత నిధులతో ప్రజలకు ఉచితంగా చూసే అవకాశం కల్పించడంతోపాటు మార్నింగ్‌షోలో ఆయన కూడా పాల్గొన్నారు. దాంతో వందలాదిమంది వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు కూడా సినిమాను ఆయనతోపాటు పాల్గొని తిలకించారు. తొలుత ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి స్థానిక మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య తదితరులు శాలువాలు,పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన సినిమాహాలులో ప్రవేశించి వ్యూహం సినిమాను పూర్తిగా చూశారు. అనంతరం విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ జీవితకథను సినిమాగా మలిచిన రామ్‌గోపాల్‌వర్మను అభినందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికి ఇష్టమైన వైఎస్ఆర్ కుటుంబంపై, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిల జీవితచరిత్రలను సినిమాగా రూపొందించి ప్రజలకు అందించడం సంతోషదాయకమన్నారు. 10సంవత్సరాలు కష్టపడి జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్ర, పొందిన ప్రజాదరణ, అధికారం పొందడాన్ని ఈ సినిమా ద్వారా వివరించారని ఆయన పేర్కొన్నారు. ప్రజా వ్యవస్థలో తప్పు, ఒప్పులను చూపే చిత్రాలను ప్రజలు ఆదరించి వాస్తవాలు తెలుసుకునేందుకు ఈ చిత్రం ఉపయోగపడుతుందని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. నిత్యం తీరికలేకుండా ఉండే తాను అందరితో కలిసి సినిమా చూడడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం,ప్రజావసరాలపై ప్రత్యేక దృష్టి సారించిన కమీషనర్





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా కేవలం 30రోజుల ముందే బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లా ఈనెలలోనే తనదైన పనితనం చూపుతున్నారు. అపారఅనుభవం, అశేష అవార్డులు,రివార్డులు,ప్రశంశలు పొందిన ఫజులుల్లా ఆత్మకూరులో కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణంనుండే అధ్యయం చేసి పరిశీలించారు. అధ్వాన్నంగా పారిశుధ్యం, కనీసం బ్లీచింగ్ ,మలాథియాన్‌కు రెండేళ్ళుగా నోచుకొనకపోవడం, తాగునీటి సరఫరా తదితరాలను గమనించారు. ప్రజారోగ్యం, ప్రజలకు కనీస సౌకర్యాలు ఆవశ్యకమని వెంటనే కార్మికులను సమాయత్తం చేశారు. ఫాగింగ్ యంత్రాలకు మరమ్మత్తులు చేయించారు. బ్లీచింగ్, మలాథియాన్ తెప్పించారు. ప్రాత:కాలంనుండే వార్డుల్లో పర్యటించడం, ఆయా ప్రాంత ప్రజాప్రతినిధులను కూడా వెంటబెట్టుకొని పర్యటించి పరిస్థితులు గమనించడం చేయడంతోపాటు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు. ఫాగింగ్ చేయించారు. మలాథియాన్ పిచికారికి, ఆయిల్‌బాల్స్‌ను కాలువల్లో వేయించేందుకు సన్నాహాల్లో ఉన్నారు. ప్రతినిత్యం ఉదయం నుండి పట్టణంలో కలియదిరగడం, పారిశుధ్యకార్మికుల హాజరు, వారి విధుల నిర్వహణను పరిశీలిస్తున్నారు. తాగునీటి సరఫరా, వీధిదీపాలు తదితరాలను పర్యవేక్షిస్తున్నారు. అనతికాలంలోనే పట్టణంలో చాలా మార్పుతెచ్చారని, అనుభవస్థుడు కావడంతో ఇటు ఉదయం వేళల్లో ప్రజారోగ్యం, ప్రజాసమస్యలపట్ల దృష్టి సారించడం, అనంతరం కార్యాలయంలో పాలనావ్యవహారాలు చూస్తుండడం సాగిస్తున్నారు. సర్వత్రా జనాలు ఆయన పాలనావిధానాలపట్ల అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయన దీర్ఘకాలం ఆత్మకూరు కమీషనర్‌గా వ్యవహరిస్తే సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని, అభివృద్ధి సాధించగలరని, మౌళిక వసతులు కల్పించగలరని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు.

# నేడు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి మస్తానమ్మ ఉత్తరక్రియలు




**తిరుపతి జిల్లా తడ సూర్య మేజర్ న్యూస్** సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ ఉత్తర క్రియలు బుధవారం తడ మండలం కాదలూరు లోని సృష్టి టౌన్ షిప్ లో నిర్వహిస్తున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు నాయకులు, అధికారులు పాల్గొని మస్తానమ్మకు నివాళు లర్పించనున్నారు.

## తెలుగుదేశం పార్టీ జనసేనల ఆధ్వర్యంలో సోషల్ మీడియా వర్క్ షాప్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ సోషల్ మీడియా సభ్యులు యువ నాయకులు ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా వర్క్ షాప్ మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ గెలుపుకు సోషల్ మీడియా సాంకేతికతని ఉపయోగించుకొని ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాల మీద ఫేస్ బుక్ ,ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ ఇలా సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లాలని సభ్యులు తీర్మానించారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట నియోజకవర్గం యువ నాయకులు నెలవల రాజేష్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గిండీ సతీష్ , ఐటీడీపీ కన్వీనర్ గోపాల్ కృష్ణ , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పరస రాజా, ఐ టి డి పి ప్రధాన కార్యదర్శి జడపల్లి వెంకటేశ్వర్లు, మధు, జనసేన పార్టీ నాయకులు యశ్వంత్ వి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు గౌడ్ హేమంత్, చైతన్య, చక్ర తేజ, బాబ్జీ, మునీంద్ర అంకయ్య, మోహన్ నాయుడు సురేష్, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.ం

## పిల్లికి కాన్పు చేయించి... మానవత్వం చాటుకున్న యువకుడు షేక్ అల్లా బక్షు



**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్.** ఓ పిల్లి ప్రసవ సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న విషయాన్ని గమనించి దానికి కాన్పుకు తీసుకెళ్లి శాస్త్ర చికిత్స చేయించి మానవత్వం చాటుకున్న ఓ సంఘటన ఓజిలి మండలం ఆరిమానుపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఆరిమాను పాడు గ్రామానికి చెందిన షేక్ అల్లా బక్షు ఇంట్లో రెండు పిల్లిలు ఉండేవి. సహజంగా ముస్లిం కుటుంబాలు పిల్లిలను ఇంట్లోకి రానివ్వరు, పెంచుకోరు. అందుకు బినంగా అల్లా భక్షు కుమార్తెలు రెండు పిల్లలను అపురూపంగా పెంచుకున్నారు. వీటిల్లో ఓ పిల్లి ఇటీవల నాలుగు పిల్లలకు జన్మనివ్వగా, రెండో కాన్పు సమయంలో రెండు కాళ్లు బయటకొచ్చి తల మాత్రం గర్భంలోనే ఉండిపోయింది. కాన్పు కష్టం కావడంతో పిల్లి పడుతున్న బాధలను చూసిన అల్లాబక్షు కుమార్తెలు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. రాత్రి సమయం కావడంతో మరుసటి రోజు అల్లాబక్షు ఆ పిల్లిని తీసుకొని నాయుడుపేట లో ఉన్న ప్రముఖ వెటర్నరీ వైద్యులు వేణుగోపాల్ వద్దకు తీసుకువెళ్ళి శాస్త్ర చికిత్స చేయించారు. మూడు పిల్లలకు పిల్లి జన్మనివ్వగా అందులో ఒక పిల్ల చనిపోయింది. విశేషమేమిటంటే వెటర్నరీ వైద్యాధికారికి ఓ రైతు శాస్త్ర చికిత్స కోసం గొర్రెను తీసుకురాగా, అటుగా వెళుతున్న అధ్యాపకుడు ఎందుకు దీనిని ఇక్కడ పెట్టారు కోసివేస్తే సరిపోతుంది కదా అని వ్యాఖ్యానించగా, పిల్లి ప్రాణాలను రక్షించేందుకు ఓ ముస్లిం యువకుడు 30 కిలోమీటర్లు ప్రయాణం చేసి శాస్త్ర చికిత్స ద్వారా ప్రాణం నిలపిన సంఘటన పైన అక్కడున్నవారు ఆశ్చర్యానికి గురయ్యారు. మానవ సంబంధాలు కనుమరుగవుతున్న ఈ రోజులలో సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చి, పిల్లితో పాటు మరో రెండు ప్రాణాలను కాపాడిన ముస్లిం యువకుని మానవత్వం పై పలువురు ప్రశంసాలు కురిపించడం విశేషం. లోకంలో ప్రాణాలు తీయమని చెప్పేవారు.. ప్రాణాలు కాపాడేవారు.. ఉంటారా? అని విభిన్న మనస్తత్వాలు కలిగిన వారు ఉంటారని సంఘటన ద్వారా స్పష్టమైనది.

## ఆర్డివో చౌరవ , కృషితోనే , సాగు నీరువిడుదల సాధ్యం: రై తులు అభినందనలు





**ఆర్డివో ,కృషితో 4 వేల ఎకరాలకు స్వర్ణ ముఖి నుండి నీటి విడుదల**

**నీళ్ళ లేక ఎండి పోతున్న వరి సాగుకు సాగు నీటిని అందించిన ఘనత గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ దే అంటున్న రైతులు**

**రైతుల దేశానికి వెన్నుఎముక ని ఏరిగన అధికారి**

**రైతులు కష్టాలను తెలుసుకొని సాగు నీటి సమస్యను ఉన్నత అధికారులు దృష్టికి తీసికెళ్లి సాధించిన అధికారి**

**ఆర్డివో చౌరవ ,కృషితోనే మూడు మండలాలు 12 గ్రామాల్లో 4000 వేల ఎకరాలకు స్వర్ణ ముఖి నుండి నీటిని విడుదల**

**ఎండి పోయే వరి పంటలకు సాగుకు అవకాశం కల్పించిన భగీరథ అధికారి ఆర్డివో కిరణ్ కుమార్**

**ఆర్డివో చౌరవ , కృషితోనే , సాగు నీరువిడుదల సాధ్యం: రై తులు అభినందనలులి**

**రైతులకు అండగా నిలిచిన అపర భగీరథలు.. ఆర్డివో కిరణ్ కుమార్, శేషురెడ్డి లకు అభినందనలు వెల్లువ**

**అపర భగీరథలు .. అందుకో మా జోతలు**

**మీ ఋణం మర్చిపోలేము ఆర్డివో సారు..!:కోట, వాకడు, చిట్టమూరు మండలాల రైతులు**

**తిరుపతి జిల్లా కోట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో రైతులు సుమారు 15వేల ఎకరాలకు పైగా వరిలి పంటలు వేసుకొన్నారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురవడంతో చివరి తడికి సాగు నీరు అవసరం వచ్చింది. చివరి తడికి సాగునీరు అందక పోతే వేల ఎకరాలు ఎండి పోయే పరిస్థులు నెలకొనే అవకాశం.కోట, వాకా డు, చిట్టమూరు మండలాల్లో వరి పంట సాగు చేసే రైతులు ఆందోళన చెందుతున్న తరుణం లో రైతుల కు సాగు నీరు తీసుకోని వచ్చి పంటలను కాపాడే మహత్తర కార్యక్రమం కు చిట్టమూరు మండలం,మల్లాం గ్రామానికి చెందిన తిరుపతి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు దువ్వూరు శేషులు రెడ్డి మూడు మండలాల గ్రామస్తులతో కలిసి నీటి సమస్యను గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ దృష్టికి తీసికెళ్లారు. రైతుల సమస్యలను పూర్తి స్థాయిలో తెలుసుకున్న ఆర్డివో కిరణ్ కుమార్ స్వయంగా రైతులు వెంటబెట్టుకుని తిరుపతి జిల్లా కలెక్టర్ వద్దకు చేరుకొని రైతుల సమస్యను క్షుణంగా వివరించారు.శేషు రెడ్డి కూడ రైతులు కష్టాలు కలెక్టర్ కు వివరించారు. రైతుల సమస్యను తెలుసుకున్న కలెక్టర్ చీఫ్ ఇంజినీరింగ్ ,మరియు ఆర్డివో కిరణ్ కుమార్ లకు సమస్యల ను పరిశీలించమని సాగు నీరు విడుదల కు చర్యలు చేపట్టామని ఆదేశాలు ఇచ్చారు. దింతో ఆర్డివో కిరణ్ కుమార్ విజయవాడ కు వెళ్లి సీఎంఓ ధనుం జయ్య రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ల తో చర్చించి కండలేరు డ్యామ్ నుండి నీటి విడుదల చేయడం ద్వారా సుమారు12 గ్రామాల్లో 4వేల ఎకరాలు పండించే అవకాశం ఉందనివారికీ వివరించారు. సియం జగన్ దృష్టికి సీఎంఓ ధనుంజయ్య రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లు తీసుకెళ్లి కండలేరు డ్యామ్ నుండి నీటిని విడుదల చేయించారు. ఆ తరువాత ఆర్డివో కిరణ్ కుమార్ ఇరిగేషన్ అధికారులు తో కలిసి కండలేరు డ్యామ్ నుండి రాంబట్లపురం మీదుగా స్వర్ణముఖి సాగునీరు విడుదల చేయించారు. .ఈ కారణంగా రామబంట్ల పురంలో నీటి కాలవను ఆర్డివో సోమవారం సాయంత్రం నుండి రాత్రి వరకు పరిశీలించారు. వరి సాగుకు కావలిసిన నీరు అందుతుందని రైతులకు ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. రైతుల కోసం ఇంతగా పాటుపడుతున్న ఆర్డివో కిరణ్ కుమార్ కు రైతులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

**ఆర్డివో కృషి కి కృతజ్ఞతలు :దువ్వూరు శేషు రెడ్డి**

కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో వేలాది మంది రైతులకు జీవన ఆధారం అయినా వరి పంటలకు చివరి తడికి అవసరమైన సాగునీరు విడుదల చేయించడం కోసం అహర్నిశలు శ్రమించిన గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కండలేరు నుండి నీటిని విడుదల చేసినప్పటి నుండి నిరంతరం పరివేక్షణ చేసి కండలేరు లో నీరు తక్కువగా ఉన్న రైతుల సంక్షేమం కోసం రైతులు పక్షం నిలబడ్డ ఆర్డివో కృషి నీ ఎన్నటికీ మరువలేనిది అనీ ఆయన తెలిపారు. ఆర్డివో కిరణ్ కుమార్ ను అపర భగీరథ డు అంటూ ప్రశంసలు కురిపించారు.

# వాకాడు గొల్లపాలెంలో విశ్రాంతి అధ్యాపకులు పాపారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మృతికి ఘనంగా నివాళులు





**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు గొల్లపాలెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన విశ్రాంతి అధ్యాపకులు, వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి తండ్రి పాపారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి భౌతిక ఖాయానికి మంగళవారం మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ లు పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, అధికారులు సుబ్రహ్మణ్యం రెడ్డికి నివాళులు అర్పించి, వారి కుమారుడు పాపారెడ్డి మనోజ్ కుమార్ ని పరామర్శించారు.టీడీపీ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి, తానంకి నానాజీ,జలీల్ అహ్మద్,వై కా పా నాయకులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కొడవలూరు దామోదర్ రెడ్డి పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వాకాటి జనార్దన్ రెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి,సన్నారెడ్డి చంద్రభూషణ్ రెడ్డి,పాదర్తి రాధా కృష్ణారెడ్డి, నందగోపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి,కోట,వాకాడు,చిల్లకూరు,చిట్టమూరు, గూడూరు మండలాలకు చెందిన ప్రముఖులు హాజరై నివాళులు అర్పించారు

## దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** రెడ్ సంస్థ ఆధ్వర్యంలో. మంగళవారం స్థానిక కళ్యాణ వీరభద్ర స్వామి ఆలయములో. దాతల సహకారంతో దివ్యాంగులకు ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి చేతులు మీదుగా దివ్యాంగులకు పాలసరుకులను పంపిణీ చేశారు. ఆంధ్ర మహిళా మండలి. ఇన్నర్ వీల్ క్లబ్ ల సహకారంతో ఫల సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతి నెల క్లబ్ సభ్యులు స్పందించి దాతలుగా రావడం అభినందనీయమని అన్నారు . సంపద కలిగిన వారు పేదలు మరియు దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో విష్ణువందన స్నేహలత రెడ్డి , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ల నూతన కమిటీ ఎంపిక

**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గ స్థాయి పాస్టర్ల నూతన అసోసియేషనన్నుమంగళవారం ఉదయ గిరిలోని ఏబిఎం చర్చిలో పలువురు పాస్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అసోసి యేషన్ అధ్యక్షులుగా బి. అహరోన్, ఉపద్యక్షులు థామస్, ప్రధానకార్యదర్శి ఎన్. జాషువా, జాయింట్ సెక్రటరీ ప్రేమానందం, ఆర్గనైజింగ్ కార్యదర్శి జోషఫ్, ట్రెజరర్ దేవిడ్, గౌరవధ్యక్షులు రమేష్ గౌరవ ఉపాధ్యక్షులుగా ముత్తయిని తోపాటు మరో ఎనిమిదిమంది సభ్యులను ఎన్నుకున్నారు.

## ఆనం కోటంరెడ్డి లను కలిసిన కాకర్ల



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ మంగళవారం మాజీ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు రూరల్ మాజీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం వారితో కొద్దిసేపు ముచ్చటించి నియోజకవర్గ పరిస్థితుల గురించి వివరించారు

## వీధి దీపాలు లేక ప్రజల అవస్థలు స్పందించిన పసుపులేటి.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం పాత బిట్రగుంట హరిజన వాడ లో వీధి దీపాలు లేక చిమ్మ చీకట్లో ఆ ప్రాంతవాసులు కాలం గడుపుతున్నారు. నెలలు తరబడి వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.పలుమార్లు పంచాయతీ అధికారుల స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ దీపాలు లేక అవస్థలు పడుతున్నామని పసుపులేటి సుధాకర్ కు గ్రామస్తులు తెలుపగా వారి సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ఎల్ఈడీ లైట్లు గ్రామస్తులకు అందజేశారు

# విధి నిర్వహణలో వ్యక్తిగత భద్రత ఉండాలి.



**సీఈఓ జి జె రావు.**

**ముత్తుకూరు, మార్చి 6 (మేజర్ న్యూస్)** విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రత పాటించాలనిఅదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ సీఈఓ జి జె రావు సూచించారు. మంగళవారం కృష్ణపట్నం ఓడరేవులో 53వ జాతీయ భద్రత వారోత్సవాలు జరిగినాయి. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాల తో పాటు ర్యాలీని ప్రారంభించారు. అదే విధంగా కార్మికులు, ఉద్యోగస్తులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడారు. భద్రతపై ఆదాని కృష్ణపట్నం పోర్టు ప్రత్యేకమైన ప్రత్యేకమైన దృష్టి కలిగి ఉంటుందని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ తెలిపారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతా ప్రమాణాలు పాటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యేక విభాగం కలిగి ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పోర్టులో భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పని సమయాల్లో భద్రతాచర్యలు పాటించడం వలన ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి పనులు సాగించాలని ఆయన సూచించారు.అనంతరం భద్రతపై వివిధ విభాగాల్లో ఉద్యోగులు కార్మికులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్ బాబు, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్ ,సేఫ్టీ హెడ్ రామకృష్ణ, రమేష్ బాబు, వివిధ విభాగాల హెచ్ఓడీలు,ఉద్యోగులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం పోర్టులో భద్రత ప్రమాణాలు ఎక్కడ.?



**కార్మికుల మృతిపై విచారణ జరిపించాలి.**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిఐటియు.**

**ముత్తుకూరు మార్చి 6 (మేజర్ న్యూస్)** అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ నందు ఎక్కడ ఉన్నాయని మండల సిఐటియు నాయకులు గోగులశ్రీనివాసులు, గడ్డం అంకయ్య ప్రశ్నించారు. మంగళవారం శ్రామిక భవనం నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణపట్నం పోర్టు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తూ చనిపోయిన యశ్వంత్ ,వేలు మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని ఈ అనుమానాలు నివృత్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలన్నారు. విచారణ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వాస్తవ విషయాలు గుర్తించాలన్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వచ్చి కార్మికులు చనిపోయారని యాజమాన్యం నమ్మించిందని వాస్తవానికి కార్మికుల మరణ వెనుక ఏదో దాగి ఉందన్నారు. చనిపోయిన కార్మికుల శరీరాలపై రక్తపు మరకలు ఉన్నాయని పీటపై అనుమానం ఉందన్నారు. కుటుంబ సభ్యులను భయపెట్టి సంతకాలు చేసుకున్నారని ఇదే నా న్యాయమంటూ సిఐటియు నాయకులు ప్రశ్నించారు. పోర్ట్ యాజమాన్యం వెంటనే చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిఐటియు హెచ్చరించింది

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోషకాహార పునరావస కేంద్రంను ప్రారంభించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 35 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పోషకాహార పునరావస కేంద్రంను నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. పోషకాహార పునరావస కేంద్రం నిర్మాణంకు డిఎం %ఒ% హెచ్ ఓ నుండి రూ.25 లక్షలు, రూ.10 లక్షలు ఎంపీ ల్యాండ్స్ నుండి నిధులు మంజూరు చేయడం జరిగింది. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్మించి, ప్రారంభించిన 20 పడకల పోషకాహార పునరావస కేంద్రంలో పౌష్టిక ఆహారం సక్రమంగా అందక ఎదుగుదలలేని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన మంచి పౌష్టిక ఆహారమును అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. అదేవిధంగా పోషకాహార పునరావస కేంద్రంలో చేరిన పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడమే కాకుండా, పిల్లల మనోవికాసానికి అవసరమైన ప్లే గ్రౌండ్ కూడా ఏర్పాటు చేయడం చాలా మంచి ప్రక్రియని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైసీపీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, సూపరింటెండెంట్ సిద్ధ నాయక్, జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డైరెక్టర్ లక్ష్మీ సునంద, ప్రిన్సిపాల్ వసుంధర దేవి, డి సి హెచ్ ఎస్ రమేష్, కో ఆప్షన్ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, మల్లు సుధాకర్ రెడ్డి, కొండేటి నరసింహారావు, మద్దాలి శ్రీధర్,ఎన్ఆర్సి బిల్డింగ్ నోడల్ అధికారి, ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, నర్సింగ్, మెడికల్ కాలేజీల వైద్యులు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజేత స్కూల్ నందు ఘనంగా జరిగిన సరస్వతి దేవి పూజ

**పోదలకురు మేజర్ న్యూస్..** స్థానిక విజేత స్కూల్ నందు పదవతరగతి విద్యార్థులకు సరస్వతి దేవి కృపా కటాక్షములు లభించి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని స్కూల్ యాజమాన్యం ఈ రోజు విద్యార్థుల చేత సరస్వతి దేవి పూజ చేయించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి.కామాక్షి గారు విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందచేశారు. హెడ్ మిస్ట్రెస్ టి. స్వప్న గారు విద్యార్థులకు పరీక్ష సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేశారు. అకడమిక్ డీన్ యస్. కవిత



గారు పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అకాడమిక్ అడ్వైసర్ పి.వేణు విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయ్యే వరకు ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి అనే విషయాన్ని అలానే పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించేందుకు ప్రణాళికనుసూచించారు. అనంతరం ఉపాధ్యాయులు అందరూ వారి సందేశాలను అందించారు.

# పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రంలో విచ్చలవిడిగా చూచిరాతలు

## బాత్ రూంలో చూసి

## రాసి పడేసిన చిట్టిలు..



**పొదలకూరు మేజర్ న్యూస్..**పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు విచ్చలవిడిగా సూచిరాతలకు పాల్పడుతున్నారు..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్విజిలేటర్లుగా పనిచేస్తున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను పట్టించుకోకుండా వదిలేయడంతో మాస్ కాపియింగ్ జోరుగా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాలేజీలోని బాత్ రూముల వద్ద విద్యార్థులు చూసి రాసి పడేసిన చిట్టిలు ( స్లిప్పులు) ఈ ఆరోపణలను నిజం చేస్తున్నాయి.పరీక్షలను సక్రమంగా నిర్వహించాల్సిన ఇన్విజిలేటర్లే ఆయా తరగతి గదుల్లో వాకిట్లో నిలబడి మరి విద్యార్థులను చూచిరాతలకు ప్రోత్సహిస్తూ, సీఎస్ ,డిపార్ట్మెంటల్ అధికారులు సెట్టింగ్ స్క్వాడ్ కూడా వచ్చే సమయాల్లో చిటికెలు వేసి హెచ్చరిస్తూ విద్యార్థులను అలర్ట్ చేస్తున్నారు. మిగిలిన సమయాల్లో విచ్చలవిడిగా వదిలేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేసే వారు ఇన్విజిలేటర్లుగా ఉన్న రూములు తప్ప మిగతా రూములో అంతా ఈ మాస్ కాపియింగ్ జరుగుతుందనే విషయాన్ని స్వయంగా విద్యార్థులే చెబుతున్నారు.ఇప్పటికీ బాత్రూంలో విద్యార్థులు రాసి పడేసిన చిట్టిలు కూడా అలాగే ఉన్నాయి. సిఎస్ ఎన్ని హెచ్చరికలు చేసిన ప్రాథమిక పాఠశాల ఇన్విజిలేటర్లలో ఎటువంటి మార్పు రావడం లేదు. సీసీ కెమెరాలు ఉన్న అవి నామ మాత్రంగానే పనిచేస్తున్నాయి. వాటి ఫుటేజ్ లని గాని నిశితంగా పరిశీలిస్తే పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు తీరు ఎలా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా జరిగేలాగా చూడాలని మండల వాసులు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకం పని కల్పనలో వైఫల్యం



**పనులు జరిగిన చోట కొలతల్లో తేడాలు**

**సామాజిక తనిఖీల్లో 1,98,000 రికవరీకి ఆదేశాలు**

## కోట, కొత్తపట్నం ఎఫ్ఏ ల పై ఆగ్రహం వ్యక్తం చేసిన పిడి

**కోట,మేజర్ న్యూస్** కోట మండలం అభివృది కార్యాలయసమావేశ మందిరంలోమంగళవారం ఉపాధి హామీ పథకం పై 2022-2023 వ సంవత్సరానికి సామజిక తనిఖీ నిర్వహించారు. తిరుపతి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ ఆద్వర్యంలో తనిఖీ లు జరిగాయి. మండలంలో పలు చోట్ల పనులు జరిగిన విధానంపై ఏ పి ఓ పై ప్రాజెక్టు డైరెక్టర్ మండిపడ్డారు.పని జరిగిన చాలా చోట్ల కొలతల్లో తేడాలున్నట్లు అధికారులు గుర్తించారు.సోషల్ ఆడిట్ అనంతరం 1,98,000 వేల రూపాయలు రికవరీ చేయనున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. కోట,కొత్తపట్నం ఫీల్డ్ అసిస్టెంట్లు కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. వర్క్ బోర్డు పని దినాల పై వివరణ అడగగా పని జరిగిన చోట ఏప్రిల్ నుంచి వర్క్ బోర్డలను పెట్టిస్తామని, పని దినాలు కల్పిస్తామని పేర్కున్నారు. సమాచారం లేకపోవడంతో సోషల్ ఆడిట్ కు ప్రజలు ఎవ్వరూ హాజరు కాకపోవడం గమనార్హం.

## కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్

గూడూరు రూరల్. మేజర్ న్యూస్. దేశంలో కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందని గూడూరు పోస్టల్ సూ పర్నిడెంట్ ఎస్.ఎస్.వి. ఏ. కె కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఒక్కో ఇంటికి 300 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనున్నారు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా సోలార్ ప్యా నాల్స్ ను అందిచనుందని తెలిపారు. 0 నుండి 150 యూనిట్లకు 30 వేల నుండి 60 వేలు రూపాయలు, 150 నుండి 300 యూనిట్లకు 60 వేల నుండి 78 వేలు రూపాయలు, 300 యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ నీ అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని పోస్టు ఆఫీసు, పోస్టు మ్యాన్ దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు..

## వెండి చీరలో దర్శనమిచ్చిన రాజరాజేశ్వరీ.



గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.గూడూరు పట్టణంలోని సత్రపు వీధిలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి వెండి చీర అలంకారం ఏర్పాటు చేశారు. అర్చకుల వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు హెూమాలు పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.



గూడూరు రూరల్ .మేజర్ న్యూస్. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం గూడూరు రూరల్ పరిధిలోని హైవేలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల వాహనాలను అతివేగంగా నడుపుతారని దీంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామని కేసులు పెట్టి జైలుకు కూడా పంపుతున్నామని చెప్పారు.

## అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ వ్యవస్థాపకరాలు బాల శైలజ గ్రామీణ మహిళ ఉపాధి అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళకు ఉపాధి కల్పనకు సంబంధించిన టైలరింగ్, గుడ్డ సంచులు తయారీ, కుట్లు,అల్లికలు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పర్యావరణ నెట్వర్క్ కన్వీనర్ కే విజయ్ బాబు పాల్గొని మహిళలకు ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళలు పాల్గొన్నారు.

## వీపీఆర్ సోదరికి

## నివాళులర్పించిన ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....**రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరి శివక్యం చెందగా, మంగళవారం నెల్లూరులోని రామమూర్తి నగర్లోని ఆమె నివాసంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి. విపిఆర్ సోదరి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, జెడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి...రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## పట్టపగలే ఇంట్లో చోరీ



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ పరిధిలోని దొడ్ల డైరీ సమీపంలో ఉన్న ప్రసన్న నగర్ లో నివాసముంటున్న భూమిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి మంగళవారం ఉదయాన్నే ఇంటి పనులు చూసుకుని తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లారు మధ్యాహ్నం భోజన సమయానికి ఇంటికి రాగానే ప్రహరీ గేటు కి తాళం తీసి లోపలికి వెళ్ళగానే ప్రధాన ద్వారం తలుపులు కొట్టి ఉండడం గమనించి లోనికి వెళ్లి చూడగా బీరువా కూడా పగలగొట్టి ఉండడాన్ని గమనించి బీరువాలు పరిశీలించారు అందులో ఉన్న ఆరు సవర్ల బంగారు నల్లపూసల దండ 35 వేల రూపాయల నగదు దొంగలించినట్లు గుర్తించారు ఈ విషయాన్ని వెంటనే పోలీసుల దృష్టికి తీసుకు వెల్లామని తెలిపారు ఇంతవరకు పోలీసులు జాడ లేకపోవడంతో బాధితులు వాపోయారు

# జగనన్న మహిళా మార్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.





### ఐదు లక్షల విరాళాన్ని అందించారు

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక ఫైర్ ఆఫీసు రోడ్ లో గతంలో అన్నా క్యాంటీన్, మొన్న ప్రెస్ క్లబ్ గా నిర్వహిస్తున్న కార్యాలయాన్ని మహిళలు ఆర్థికంగా ఎదగాలి అనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మహిళ మార్టును మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. మొదటిగా యోప్మ మహిళలు ఎమ్మెల్యే కు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చిందేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమానికి హాజరైన యోప్మ మహిళలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహిళలు వ్యాపారం కొరకు తీసుకువచ్చిన వస్తువులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐదు లక్షల రూపాయల చెక్కును యోప్మ మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

### -రేపు ఉదయం 10 గంటలకు

### ఎంపీ కార్యాలయం ప్రారంభం

### నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు పార్లమెంటు వైస్సార్సీపీ అభ్యర్థి వేణంబాక విజయ సాయిరెడ్డి నెల్లూరు నగరానికి బుధవారం ఉదయం విచ్చేస్తున్నారని ఈ పర్యటన విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు..మంగళవారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయసాయి రెడ్డి ఉదయం 8:00 కల్లా అయ్యప్ప గుడి దేవస్థానం వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఇక నుండి నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వీ. విజయసాయిరెడ్డి నెల్లూరులోనే ఉంటారని, నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ లో నివాసం కూడా తీసుకోవడం జరిగిందన్నారు. నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప గుడి నుంచి రామ్మూర్తి నగర్ వరకు జరిగే ప్రదర్శనలో భాగంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాలకు విజయ్ సాయి రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పిస్తారన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తల తరలిరావాలని కోరారు.నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు నగర వైసిపి ఇన్చార్జి మహమ్మద్ ఖలీల్ అహ్మద్, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, కందుకూరు వైసిపి పరిశీలికలు మన్నెమాల సుకుమార్ రెడ్డి, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే టిడిపి లక్ష్యం.

### -పేదల పట్ల టీడీపీ చిత్తశుద్ధితో పనిచేస్తుంది- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరం 51 వ డివిజన్లోని అరవ వీధిలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసిన నారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ
పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ చిత్తశుద్ధితో పని చేస్తుందని, పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధి కి కట్టుబడి ఉంటుందని అన్నారు.
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల వారి పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు.కుల భాగస్వామ్యం, సామాజిక అభివృద్ధి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారు లాభపడతారని తెలిపారు.వైసిపి తిరిగి అధికారంలోకి వస్తే భవిష్యత్తు తరాలు అంధకారంలోకి వెళ్లిపోతాయని టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు మనుగడ ఉంటుందని తెలిపారు.రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, అరవ రాజేష్, జీనత్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అమ్మవార్లకు చప్పర ఉత్సవం.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం, నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగామంగళవారం ఉదయం 9.00 గ.లకు, చప్పర ఉత్సవం పై శ్రీ స్వామి అమ్మవార్లను పేట ఉత్సవం పై ఊరేగించడ%శీ% జరిగింది. రాత్రి 7.00 గంటలకు స్వామి, అమ్మవార్లను పురుష మృగ వాహనం ద్వారా ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి,అమ్మవార్ల కృపా కటాక్షాలు పొందారు.



### పరీక్షకు 83 మంది విద్యార్థులు డుమ్మా.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ (ఇంగ్లీష్ సబ్జెక్టు ) రెండవ సంవత్సరం పరీక్షలు మంగళవారం నాడు ప్రశాంతంగా జరిగినవి. ఈ పరీక్షలకు జనరల్ విద్యార్థులు 22,150 మందికి గాను 21,733 మంది విద్యార్థులు హాజరైనారు. 417 మంది విద్యార్థులు హాజరు కాలేదు.అలాగే ఒకేషనల్ విద్యార్థులు 1,242మందికి గాను 1,159 మంది విద్యార్థులు హాజరైనారు 83 మంది విద్యార్థులు హాజరు కాలేదు.మొత్తం (జనరల్ ఒకేషనల్)కలిపి 23,392 మంది విద్యార్థులకు గాను 22,892మంది విద్యార్థులు హాజరైనారు. 83 మంది విద్యార్థులు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాలను ఆర్ఐఓ డాక్టర్ ఏ శ్రీనివాసులు, డి వి ఈ ఓ, డిఇసి సభ్యులు, స్క్వాడ్ బృందం పర్యవేక్షించింది.

### కావ్య కు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి అలేఖ్య దంపతులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, మరియు ఏఎంసీ మాజీ చైర్మన్ రాజకీయాలలో ఉ దండడు, ఎంతో మందికి రాజకీయ భవిష్యత్తును కల్పించి ప్రస్తుతం ఈరోజు కౌన్సిలర్స్ గా గెలిచి రాజకీయాల్లో ఉన్నత స్థానంలో ఉండేందుకు కారకులైన స్వర్గీయ గ్రంధి యానాది శెట్టి కుమార్తె పోతుగంటి అలేఖ్య దంపతులు మంగళవారం స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నీ కలసి ధన్యవాదాలు తెలిపారు.

### ఆర్డీవో ని కలిసిన జిల్లా ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఐ. సాయి ప్రసాద్.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో లాయరు వృత్తిని నిర్వహిస్తూ ప్రజలకు తను ఎంతో కొంత సేవ చేస్తూ, పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సలహాలు ఇస్తూ అవసరమైతే పేదల పక్షాన నిలబడి కోర్టులో ఎంతోమందికి సహాయం చేసిన వ్యక్తి ఐ. సాయి ప్రసాద్ ఆయన చేసిన సేవలు గుర్తించి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియమించారు. అనంతరం మంగళవారం కావలి ఆర్డిఓ సీనా నాయకులు కావలి నియోజక వర్గం లో జరుగుతున్న వివిధ సమస్యలపై చర్చించారు. ఎస్సీ ఎస్టీ అండ్ విజిలెన్స్ విజిలెన్స్ మార్టిన్ కమిటీ సభ్యులుగా ఎన్నికైనందుకు ఆర్డిఓ సేనానాయక్ సాయిప్రసాదు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి. శ్రీనివాసులు, ఆర్ సాయికృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాబు తోనే రాష్ట్ర అభివృద్ధి



**రాపూరు మేజర్ న్యూస్:** రాపూరు మండలం తానంచర్ల గ్రామంలో వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ పిలుపుమేరకు క్లస్టర్4 ఇన్చార్జి నువ్వుల శివరామకృష్ణ యూనిట్ అందిన మాధవరెడ్డి సూచనలతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తానంచర్ల గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో చదువుకునే ప్రతి ఒక్కరికి అమ్మ ఒడి పథకం అమలు చేస్తారని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి జనసేన కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సర్వేపల్లి కోటయ్య, మండల ప్రధాన కార్యదర్శి తూమాటి పెంచలయ్య గ్రామ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.